# Hon'ble Vice-Chancellor Interacted with Research scholars

**Date: 08.02.2019**

Today Dravidian University Vice-Chancellor Prof.Yedla Sudhakar spoke to the research scholars on various issues like lab facilities, financial support and other related issues. If they come with proposal he also assured the scholars that he could arrange some financial support through some funding agencies. He also said that if the research scholars work for more than fifteen hours per day they could achieve better results. He also enquired about the availability of science and various other journals. He also said that if we send our Ph.D thesis to National and International evalution we can limelight our research across the country. In this meeting incharge Registrar Prof.S.Penchulaiah, Dean of Academic Affairs Prof.G.L.Narayanappa acompanied Vice-Chancellor.

ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య యెడ్ల సుధాకర్ గారు వర్శిటీ పరిశోధక విద్యార్థులతో ఎమెనో భవనంలోని సెమినార్ హాలులో ఉదయం 11.30 గంటలకు సమావేశమయ్యారు. పరిశోధక విద్యార్థులకు ల్యాబ్ వసతులు గురించి, పరిశోధనా సౌలభ్యం కొరకు అవసరమైన కంప్యూటర్ల సౌకర్యం గురించి అడిగితెలుసుకున్నారు. పరిశోధక విద్యార్థుల ఫెలోషిప్ విషయాల గురించి, ప్రాజెక్టుల విషయాల గురించి తెలుసుకున్నారు. ఫండింగ్ లేక సెల్ఫ్ సపోర్ట్‌తో పరిశోధనలు చేస్తున్న పరిశోధకులు ఎవరైనా వుంటే సరైన రీసెర్చ్ ప్రపోజల్స్‌తో వచ్చినట్లైతే కొన్ని సైన్స్ సంస్థల ద్వారా అవసరమైన ఆర్థిక సహాయం పొందడానికి వీలు కల్పిస్తామని తెలిపారు. ప్రతి పరిశోధక విద్యార్థి రోజుకు 15 నుండి 18 గంటల పాటు పరిశోధనపై దృష్టిసారించి శ్రమించినట్లైతే సత్ఫలితాలను సాధించగలమని తెలిపారు.

పరిశోధనలకు సంబంధించి సైన్స్ మరియు ఇతర జర్నల్స్ ఏవేవి అందుబాటులో వున్నాయో తెలుసుకుని, పరిశోధనలకు అవసరమైన అందుబాటులో లేని జర్నల్స్‌ను తెప్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థులు సైన్స్ డైరెక్టర్ అనే ఆన్‌లైన్ జర్నల్‌ను ద్రావిడ విశ్వవిద్యాలయ పరిశోధకులకు అనువైన విధంగా అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

పిహెచ్.డి పరిశోధనా గ్రంథాల ఎవ్యాల్యువేషన్ కొరకు రాష్ట్ర, దేశ విశ్వవిద్యాలయాలకు పంపించడమే కాకుండా ఇంటర్నేషనల్ స్థాయిలో పంపించినట్లైతే మనం చేసే పరిశోధనల గురించి విస్తృత స్థాయిలో ఫలితాలు పొందడానికి వీలుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.పెంచులయ్య, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య జి.ఎల్.నారాయణప్పలు పాల్గొన్నారు.






PRESS